## ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రత్యేకత చొరవ తో రైతులకు యూరియా పంపిణీ



ఆత్మకూరు, సెప్టెంబర్ 27 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో రైతులు యూరియా దొరక్క ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రత్యేక చొరవతో ఆత్మకూరు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం మండల పరిధిలోని తోపుదుర్తి పి.యా లేరు గ్రామాల్లో రైతులకు అధికారులు యూరియా సజావుగా పంపిణీ చేశారు, రైతులు యూరియా దొరకలేదని తమ దృష్టికి రాకూడదని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మండలంలో రైతులకు సరిపడా యూరియాను అన్ని రైతు సేవా కేంద్రాల్లో కూడా నిలువ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారులకు సూచించారు.

## సంతాన లక్ష్మి అలంకరణలో దర్శనం ఇచ్చిన ఉద్భవ లక్ష్మీదేవి



ఉరవకొండ, సెప్టెంబరు 27(అనంత ప్రభ)

జిల్లాలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన పెన్నాహొబిలంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ, ప్రాంతంలో ఉన్న ఉద్భవ లక్ష్మీదేవి ఆలయంలో, దసరా శరన్నవ రాత్రుల పురస్కరించుకొని, శనివారం ఆరువ రోజు సంతాన లక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. సుప్రభాత సేవలో భాగంగా తెల్లవారుజామున అమ్మ వారికి పుష్పాలతో, పట్టు వస్త్రాలతో, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్చనలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలను, మహా మంగళ హారతి కార్యక్రమాలను నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో

ఇంచార్జ్ ఈవో తిరుమలరెడ్డి, ప్రధాన అర్చకులు ద్వారకనాథ్ చార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, పాల్గొన్నారు

## తాడిపత్రి రూరల్ సెక్టార్ జీవీపీ కాలనీలో రాష్ట్రీయ పోషణ మాసం 2025 కార్యక్రమం



తాడిపత్రి, సెప్టెంబరు 27(అనంత ప్రభ)

తాడిపత్రి రూరల్ సెక్టార్ మీటింగ్ జీవీపీ కాలనీ 1 ఏ డబ్ల్యూ సి జరిగినది. ప్రధానంగా ఈ పోషణ మాసం యొక్క ముఖ్య ఉద్దేశం సిడిపిఓ తెలియజేస్తూ ఈ రోజు చేయవలసిన అప్డేషన్ లో భాగంగా డిజిటలీకరణ ద్వారా సమగ్ర పోషణ బలమైన అడుగు వేద్దాం అని, ఈ రోజు పి ఎం ఎం వి వై లో గర్భవతుల నమోదు గురించి మరియు పిల్లలకు అపార్ ఐడి మరియు ఆభా ఐడి ( వన్ నేషన్ వన్ ఐడి) లపై అవగాహనలను కూడా చేయడమైనది. అలాగే సి ఎంఎఎం యొక్క ఉద్దేశం మరియు 10 కీలక అంశాలు, ఐ వై సి ఎఫ్ గురించి తెలియజేస్తూ పిల్లలకు బరువు మరియు ఎత్తు తీసి అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహనా కల్పించడమైనది. ఈ కార్యక్రమం లో సిడిపిఓ సాజిదా బేగం, సూపర్వైజర్ ఉమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు, మరియు తల్లులు హాజరు కావడం జరిగినది.

## గుడిబండ మండలంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయితీలో రచ్చబండ కార్యక్రమం

మడకశిర, సెప్టెంబరు 27(అనంత ప్రభ)

ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు మరియు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాలమేరకు, రేపు అనగా 28- 09- 2025 గుడిబండ మండలంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయితీలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలపై చర్చించి, టీడీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చి 18 నెలలు గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చక, మోసపూరిత హామీల గురించి చర్చించడం , వైసీపీ పార్టీ బలోపేతానికి గురించి పలు అంశాలపై చర్చించడం జరుగుతుంది. ఈ కార్యక్రమలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మరియ నియోజకవర్గం సమన్వయ కర్త ఈరలక్కప్ప గారు మండల అనుబంధ కమిటీలు, వైఎస్ఆర్సీపీ పార్టీ పెద్దలు, మరియు జడ్పీటీసీ , ఎంపీపీ మరియు ఎంపీటీసీలు,వైస్ ఎంపీపీ లు , గ్రామ సర్పంచులు , కొత్తగా నియమించిన గ్రామ పంచాయతీ పార్టీ అధ్యకులు, అన్ని అనుబంధ విభాగాల పంచాయితీ అధ్యక్షులు , సోషియల్ మీడియా కో -కన్వీనర్లు ,కార్యకర్తలు, వైసీపీ కమిటీ నాయకులు వైసీపీ కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము




## "గట్టి పట్టుదల,సంకల్పమే విజయానికి తొలి అడుగు



కూడేరు, సెప్టెంబర్ 27 (అనంత ప్రభ)

కూడేరు గ్రామానికి చెందిన వడ్డే నాగన్న మరియు వడ్డే అంజనమ్మ దంపతుల కుమారుడు వడ్డే ధనుంజయ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన మెగా %ణూజ%-2025 లో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉద్యోగం సాధించి, తల్లిదండ్రుల కలను సాకారం చేశారు. అమరావతిలో నియామక పత్రాన్ని అందుకొని తన ఆనందాన్ని అనంత ప్రభ దినపత్రికతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా తల్లిదండ్రులు కష్టపడి నన్ను చదివించారు. నా ఉద్యోగ సాధనలో నా కుటుంబసభ్యులు ప్రోత్సాహం,వారి యొక్క సహకారం మర-ువలేనిది. ఒక ప్రణాళిక తయారు చేసుకుని ఒక లక్ష్యంతో ప్రయత్నం చేస్తే తప్పకుండా విజయం సాధిస్తాము అన్నారు. నాకు వచ్చిన ఈ ఉద్యోగంతో విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి, మంచి భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తానని ఆనందాన్ని వ్యక్తం చేశారు

## 13వ వారం పూర్తి చేసుకున్న అన్నదాన కార్యక్రమం



శింగనమల, సెప్టెంబరు 27(అనంత ప్రభ)

ఈ సందర్భంగా జే రాంచరణ్ యాదవ్ మాట్లాడుతూ బుక్కరాయసముద్రం మండలం దయ్యాలగుంటపల్లి గ్రామవాసి

మాడిశెట్టి సురేష్ సందర్భంగా శ్రీ ఋషి శృంగ మహ-ాముని శ్రీ రంగరాయల వారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామి వారి సన్నిధిలో మాడిశెట్టి సురేష్ కు రామ్ చరణ్ యాదవ్ శాలువా కప్పి సన్మానించారు అలానే స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు , అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్, అన్నదాన కార్యక్రమానికి ప్రతి శనివారం కూరగాయలు ఇస్తున్న గోవిందరానిపేట ఏ కుల ఆదికి శాలువా కప్పి సన్మానించారు అలాగే స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు అలానే శివపుర గ్రామానికి చెందిన అన్నదాన కార్యక్రమానికి, 25 కిలోల ధాన్యం అందజేసిన రమేష్ కి ఎంపీడీవో భాస్కర్ సన్మానం చేశ-ారు, అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు, అనంతపురం మాసూలు ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి నాలుగు అన్నం వడ్డించడానికి బేషన్లు ఇచ్చారు ఇచ్చార వారికి స్వామి వారి సన్నిధిలో అందజేసినట్లు తెలిపారు,స్వామివారి కి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం రామ్ చరణ్ యాదవ్ , అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నట్లు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నవారు

సింగనమల మండల, నియోజవర్గ ప్రజలు అనంతపురం జిల్లా శివపురం బండమీద పల్లి చక్కరయిపేట, పోతురాజు కాలవ, పెద్దమట్లగుంది, నార్పల, బుక్కరాయసముద్రం, దయ్యాలగుంటపల్లి వెంకటాపురం,సలకం చెరువు బండమీద పల్లి చిన్న చిన్న జలాలపురం గ్రామ భక్తాదులు ప్రజలు పాల్గొన్నట్లు తెలిపారు

## ప్రభుత్వ వైద్యశాల ముందు సిపిఎం ధర్నా



ఉరవకొండ, సెప్టెంబరు 27(అనంత ప్రభ)

ప్రభుత్వ హాస్పిటల్ ప్రజలు అనారోగ్యం కారణాలతో వస్తున్న వారి పట్ల సిబ్బంది తీరుపై పేద మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రికి వస్తూ ప్రభుత్వ వైద్యం చేయించుకుంటున్నారు అటువంటి ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు రోగుల పట్ల అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు . వైద్యులు దగ్గరికి వస్తే సగం జబ్బు నయం కావాలని అంటారు అలా కాకుండా డాక్టర్ల దగ్గరికి వస్తే ఉన్న జబ్బు మాట దేవుడెరుగు లేని జబ్బు తగిలించుకొని పోయే విధంగా వైద్య సిబ్బంది తీరు ఉందన్నారు. మన ప్రభుత్వ ఆసుపత్రి నందు జ్వరంతో బాధపడుతూ చిన్న ఐదు సంవత్సరాల పిల్లవాడు చనిపోవడం జరిగింది ప్రభుత్వ వైద్యులు మాత్రం ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు .వీరికి వారి సొంత ప్రవేట్ క్లినిక్లు మీద ఉన్న శ్రద్ధ ప్రభుత్వ వైద్యం అందించే దానిమీద లేదన్నారు ఏదైనా చిన్న యాక్సిడెంట్ అయి వస్తే అనంతపురం జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేసే వైద్య అధికారులు ఎందుకని నిన్న జరిగిన పిల్లవాని విషయంలో అధికారులు స్పందించడం లేదన్నారు. ఇక్కడ డాక్టర్లు ఎవరు రోగులను చేయి పట్టుకుని శతస్కోపు ద్వారా పరీక్షించిన సందర్భాలు లేవు రోగాలు జ్వరం వచ్చిందంటే మాత్రలు మాత్రమే ఇసా-ారు. ఎక్కడా కూడా ఏ రోగికి స్వయంగా చేయి పట్టుకుని చూసిన పాపాలు పోలేదు అందుకనే సిపిఎం పార్టీగా మేము డిమాండ్ చేస్తున్నాం వెంటనే నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిని రిమూవ్ చేయాలని రోగులకు నాణ్యమైనవైద్యం అందించాలని డాక్టర్లందరూ అందుబాటులో ఉండాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధుసూదన్ , సంఘం నాయకులు సీనప్ప, సిద్ధప్ప ,రవికుమార్, రామాంజనేయులుకొలు రైతు సంఘం నాయకులు వెంకటేశులు, సుంకన్న వెంకటేశు లు తదితరులు పాల్గొన్నారు.

## గువ్వల శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో చంద్రబాబు మోసాలపై ఇంటింటి చైతన్య యాత్ర!



శింగనమల, సెప్టెంబరు 27(అనంత ప్రభ)

శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా.సాకే శైలజనాథ్ గారి పిలుపుమేరకు, బుక్కరాయసముద్రం మండలం గువ్వల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో "ఇంటింటికీ చంద్రబాబు మోసం %-% మోసపూరిత హామీలు రీకాలింగ్" కార్యక్రమం సోమవారం బుక్కరాయసముద్రం మండలం లోని కెకె అగ్రహారం, సంజీపురం, బొమ్మలాటపల్లి, చెన్నంపల్లి గ్రామాల్లో శనివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పించిన విధానాన్ని ప్రజలకు వివరిస్తూ, తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలోని అవాస్తవాలపై అవగాహన కల్పించారు.ప్రజలను మళ్ళీ మోసం చేయడానికి టీడీపీ యత్నిస్తున్నట్లు నేతలు విమర్శించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సీపీ నాయకులు కార్యకర్తలు

తదితరులు పాల్గొన్నారు.పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమానికి హాజరై చంద్రబాబు విధానాలను వ్యతిరేకిస్తూ తమ అభిప్రాయాలు వ్యక్తపరిచారు.

ఈ కార్యక్రమంలో రామకృష్ణ రెడ్డి, తిప్పరెడ్డి, జూటూరు నారాయణ, జూటూరు ఆదినారాయణ,టి .నారాయణస్వామి, ఓబిరెడ్డి, రమణ రెడ్డి,మల్ల రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఎంపీటీసీ చంద్ర,సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచ్ కాటమయ్య, అనేరి. ఆదినారాయణ, బి .భాస్కర్ రెడ్డి, టి .నారాయణ స్వామి, %ం%.భాస్కర్ రెడ్డి, రమణ రెడ్డి, నాగరాజు, కాటమయ్య,సురేష్, మలేష్, అంజి,రఘునందన, భాస్కర్, పెద్దన్న, మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## "డిజిటల్ బుక్" ఆవిష్కరణ కార్యక్రమం మరియు "జనం కోసం జగన్" కార్యక్రమం



శింగనమల, సెప్టెంబరు 27(అనంత ప్రభ)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా, కూటమి ప్రభుత్వం కారణంగా అన్యాయానికి గురవుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలవడానికి డిజిటల్ బుక్కును ఆవిష్కరించిన విషయం మనకు విధితమే.

ఈ డిజిటల్ బుక్ ను క్షేత్రస్థాయిలో కార్యకర్తలు అందరికీ చేరువ చేసే క్రమంలో భాగంగా 29-09-2025 సోమవారం ఉదయం 10 గంటలకు సింగనమల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం బుక్కరాయసముద్రం నందు నియోజకవర్గస్థాయిలో "డిజిటల్ బుక్" ఆవిష్కరణ కార్యక్రమం మరియు "జనం కోసం జగన్" కార్యక్రమాన్ని సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ గారి గ్రామాల్లో పర్యటన వివరాలు చర్చించుట మొదలగు కార్యక్రమాలు జరుగును.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ అనంత వెంకటరామిరెడ్డి గారు, సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ గారు, నియోజకవర్గ పరిశీలకులు ఎల్ఎం మోహన్ రెడ్డి గారు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి గార్లదిన్నె మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుబంధ విభాగాల అధ్యక్షులు జడ్పిటిసి,ఎంపీపీ,వైస్ ఎంపీపీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ విభాగాల అధ్యక్షులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నాము.

## నేడు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవము



ఆత్మకూరు, సెప్టెంబరు 27 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామం లో ప్రసిద్ధి గాంచిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం 28-09-2025, ఆదివారం, ఆశ్వియుజ మాస శు ద్ధ షష్ఠి పురస్కరించుకుని ఉదయం 10:00 గంటలకు శ్రీ వల్లీ దేవసేన సవే-ంత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణమహొత్సవం నిర్వహించబడును . అలాగే ఉదయం 10:00 గంటలకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం నిర్వహించబడును పాలాభిషేకం టికెట్ -100 -00 ,

కల్యాణోత్సవం టికెట్ -600-00 .

సమయానికి ముందే సేవాటికెట్లు పొందవలెనని కోరుచున్నాము . భక్తాదులు పై కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులగుదురని కోరుచున్నాను

## వైభవంగా స్వామివారి పల్లకి సేవ భక్తులతో కిటకిటలాడిన దేవాలయం



ఉరవకొండ, సెప్టెంబరు 27(అనంత ప్రభ)

జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నాహొబిలంలోని లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయంలో శనివారం పురస్కరించుకుని, స్వామివారి పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. సుప్రభాత సేవలో భాగంగా తెల్లవారుజామున స్వామివారి మూలవిరాట్ కు అభిషేకం, పుష్పాలతో అలంకరించారు. అర్చనలు, పూజ కార్యక్రమాలను, మహా మంగళహారతి కార్యక్రమాలను నిర్వహించారు. భూదేవి శ్రీదేవి సన్నితుడైన నరసింహ స్వామి ఉత్సవ మూర్తులను, ప్రత్యేక పల్లకిలో కొలువదీర్చారు. అనంతరం భాజాభజంత్రీల నడుమ స్వామివారిని దేవాలయ ప్రాంగణంలో ఊరేగించారు. స్వామి వారిని దర్శించుకోవడానికి ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో, దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారిని దర్శించుకుని తమ మొక్కబడులను తీర్చుకున్నారు. దేవాలయ దిగు ప్రాంతంలో అన్నదాన సత్రంలో, స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈవో తిరుమలరెడ్డి, ప్రధాన అర్చకులు ద్వారకనాథ్ చార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, గుండు రావు తదితరులు పాల్గొన్నారు.


## డీఎస్సీలో నియామక పత్రం అందుకున్న ప్యాట్లో ఇందిర




ఉరవకొండ, సెప్టెంబరు 27(అనంత ప్రభ)

ఏపీ డీఎస్సీ విజేతలకు విద్యాశాఖ ఇటీవల నియామక పత్రాలను అందజేసింది.ఈ నియామక పత్రాలు అందుకున్న వారిలో మన విడపనకల్ మండలం నుండి ఎన్,తిమ్మాపురం గ్రామానికి చెందిన ప్యాట్లో ఇందిర డాటర్ ఆఫ్ చిదానంద రెడ్డి తెలుగు పండిట్ విభాగంలో జిల్లాలో ఆరో ర్యాంకు సాధించారు.గతంలో తెలుగు విభాగంలో పీహెచ్డీ పట్టా కూడా సాధించడం జరిగింది.ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం కష్టమని,కానీ కృషి చేస్తే అసాధ్యం అంటూ ఏమీ ఉండదని,అందుకు కావలసింది ఎంచుకున్న లక్ష్యం మీద ఆసక్తి,ఇష్టంతో పాటు కుటుంబం సపోర్ట్ ఉంటే ఏమైనా సాధించవచ్చని తెలిపారు.

## వైద్యం కోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం



శింగనమల, సెప్టెంబరు 27(అనంత ప్రభ)

శింగనమల నియోజకవర్గం శింగనమల మండలం శింగనమల గ్రామనివాసి షంషీర్ వలి అనారోగ్యానికి గురై అనంతపురంలోని స్వర ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న షంషీర్ వలి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం కొరకు ₹10,000/- పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు మాట్లాడుతూ...

షంషీర్ వలి త్వరగా కోలుకోవాలని వారి కుటుంబ సభ్యులకు ఆధైరపడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఎపి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ, రాజబాబు కాయల సురేష్ యాదవ్, డీలర్ మసూద్ వలి, ఆర్మీ జిలాన్, మసూద్ వలి మాబు, నూర్, తదితరులు పాల్గొన్నారు

## వాహనాల తనిఖీలు



పుట్టపర్తి, సెప్టెంబరు 27(అనంత ప్రభ)

జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు...

పోలీసులు ఈరోజు వాహనాల తనిఖీలు విజిబుల్ పోలీసింగ్ , డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టారు...

ముఖ్యంగా... రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు డ్రంకన్ డ్రైవ్, చేపట్టి బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించే వారిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు

ప్రజల భద్రత, భరోసా కల్పిస్తూ విజిబుల్ పోలీసింగ్, నేరాలు జరగకుండా కట్టడి చేస్తూ నిఘా మరియు పెట్రోలింగ్ లు ముమ్మరం చేశారు